# రేపు జేఎన్‌టీయూ స్నాతకోత్సవం




మాట్లాడుతున్న జేఎన్‌టీయూ వీసీ కిషన్ కుమార్ రెడ్డి

**కేపీహెచ్‌బీకాలనీ:** జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం 13వ స్నాతకోత్సవాన్ని మంగళ వారం వర్సిటీలోని ఆడిటోరియంలో నిర్వహి స్తున్నట్లు జేఎన్‌టీయూ వీసీ టి. కిషన్ కుమార్‌రెడ్డి తెలిపారు. ఆదివారం సమావేశంలో ఆయన మాట్లా డారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరు కానున్నారని పేర్కొన్నారు. అదే విధంగా గౌరవ డాక్టరేట్‌ను ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ చైర్మన్(ఏఐసీటీ ఈ) టి.జి సీతారామ్‌కు ఇవ్వనున్నట్లు తెలిపారు. జేఎన్‌టీయూహెచ్ నేషనల్ అసైన్‌మెంట్‌లో ఏ+ గ్రేడ్ దక్కిందని, ఇంజినీరింగ్ స్ట్రీమ్‌లో దేశ వ్యాప్తం గా 88వ ర్యాంకు విశ్వ విద్యాలయంకు దక్కిందని తెలిపారు. యూజీ కోర్సులు, పీజీ కోర్సులలో సిల బస్‌ను రూపొందిస్తున్నామని, ఉపాధి, నైపుణ్య అవసరాలకు అనుగుణంగా సిలబస్‌ను సవరి స్తున్నట్లు పేర్కొన్నారు. స్నాతకోత్సవంలో 92,118 డిగ్రీలు, డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ 24,174 మందికి బం గారు పతకాలు అందజేయనున్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో విశ్వ విద్యాలయం, కళాశాల లకు చెందిన 791 మంది విద్యార్థులు క్యాంపస్ ప్లేస్ మెంట్స్‌కు ఎంపిక అయ్యారని పేర్కొన్నారు. ఎన్ఎ స్ఎస్ సెల్, జేఎన్‌టీయూకు హరితహారం అవార్డు, ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డులు దక్కాయని పేర్కొన్నారు. సమావేశంలో రెక్టార్ విజయ్‌కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, వివిధ విభాగాల ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

# రేపు జేఎన్టీయూహెచ్ కాన్వొకేషన్

**హైదరాబాద్, వెలుగు:** జవహర్‌లాల్ నెహ్రూ టెక్నా లాజికల్ యూనివర్సిటీ(జేఎన్టీయూహెచ్)13వ స్నాతకోత్సవాన్ని ఈ నెల 3న నిర్వహించనున్నట్లు వర్సిటీ వీసీ టి. కిషన్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కా ర్యక్రమానికి చీఫ్ గెస్టుగా ఏఐసీటీఈ చైర్మన్ ప్రొఫెసర్ టీజీ సీతారామ్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరుకాను న్నట్లు వెల్లడించారు. ఆదివారం జేఎన్టీయూలో వర్సిటీ రెక్టార్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరా వు తదితరులతో కలిసి ఆయన మీడియాతో మాట్లా డారు. వర్సిటీ జేఎన్ ఆడిటోరియంలో మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు కాన్వొకేషన్ ప్రారంభం కా నున్నదని వెల్లడించారు. ఈ సందర్భంగా సీతారామ్ కు గౌరవ డాక్టరేట్ ను అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా 92,118 మందికి డిగ్రీలు, 74 మందికి గోల్డ్ మెడల్స్ ప్రదానం చేయ నున్నామని వెల్లడించారు. జేఎన్టీయూకు న్యాక్ ఏప్లస్ గ్రేడ్‌తో పాటు ఎన్ఐఆర్ఎఫ్ లో 88వ ర్యాంకింగ్ సా ధించినట్లు తెలిపారు.

# రేపు జేఎన్‌టీయూహెచ్ 13వ స్నాతకోత్సవం




మాట్లాడుతున్న వీసీ కిషన్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ డా.కె.వి.వెంకటేశ్వరరావు, రెక్టార్ డా.కె.విజయ్‌కుమార్ రెడ్డి

హైదరాబాద్ సిటీ, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్‌టీయూహెచ్) 13వ స్నాతకోత్సవాన్ని మంగళవారం విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్నట్లు వర్సిటీ వైస్ చాన్స్‌లర్ టి.కిషన్ కుమార్ రెడ్డి తెలిపారు. జేఎన్‌టీయూహెచ్‌లో ఆదివారం విలేకరుల సమావేశంలో రిజిస్ట్రార్ డా.కె.వి.వెంకటేశ్వరరావు, రెక్టార్ డా.కె.విజయ్‌కుమార్ రెడ్డిలతో కలిసి ఆయన వివరాలను వెల్లడించారు. గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఈ) చైర్మన్ ప్రొ.టి.జి.సీతారాం స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథులుగా హాజరుకానున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రొ.టి.జి.సీతారాంకు గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేయనున్నామని చెప్పారు. స్నాతకోత్సవంలో 2023-24 విద్యాసంవత్సరానికిగాను 92,118 డిగ్రీలు, 74 బంగారు పతకాలు అందజేయనున్నట్లు తెలిపారు. 77,559 అండర్ గ్రాడ్యుయేట్, 13,063 పోస్ట్ గ్రాడ్యుయేట్, 950 డాక్టర్ ఆఫ్ ఫార్మసీ, 305 డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ సర్టిఫికెట్లు ప్రదానం చేయనున్నట్లు చెప్పారు. అలాగే కొత్తగా ఆరు అవగాహన ఒప్పందాల (ఎంవోయూ)పై సంతకం చేసినట్లు తెలిపారు.

# JNTU-H to roll out new syllabus

**Hyderabad:** JNTU-H said on Sunday that it would implement a new syllabus for undergraduate and postgraduate courses starting this academic year, to better align its programmes with industry needs and job readiness. The revised curriculum, introduced under the 'R25' regulations, will apply across engineering, sciences, management, pharmacy, and humanities streams.

The announcement came at a press meet to announce JNTUH's 13th convocation on June 3, where the university will confer 92,118 degrees for the 2023-24 academic year. The conferees include 77,559 undergraduate, 13,063 postgraduate, 950 Doctor of Pharmacy, 305 PhDs, 10 MS, and 230 students awarded through MoU-based programmes. The university will present 74 gold medals to meritorious students.

The university said campus placements in 2024-25 saw 791 students from university colleges placed, with an average salary package of â‚¹4.2 lakh per annum and the highest at â‚¹26 lakh. It also hosted a job fair in August last year where around 20,000 offers were made.

The convocation will be held at the university's auditorium in Kukatpally.

# రేపు జేఎన్టీయూహెచ్ స్నాతకోత్సవం




వేడుకల వివరాలను వెల్లడిస్తున్న వీసీ కిషన్ కుమార్‌రెడ్డి

కేపీహెచ్‌బీ కాలనీ, జూన్ 1: జవహర్‌లాల్ నెహ్రూ టెక్నికల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ (జేఎన్టీయూహెచ్) 13వ స్నాతకోత్సవ వేడుకలను మంగళవారం నిర్వహించనున్నట్లు వర్సిటీ వీసీ టీ కిషన్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఆదివారం యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రెక్టార్ విజయ్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్లుతో కలిసి వీసీ మాట్లాడారు. స్నాతకోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీ ఛాన్స్‌లర్ జిష్ణుదేవ్ వర్మ హాజరుకానున్నారని తెలిపారు. ఈ వేడుకలలో ఏఐసీటీఈ ఛైర్మన్ టీజీ సీతారామ్‌కు గౌరవ డాక్టరేట్‌ను అందించనున్నట్లు ప్రకటించారు. యూనివర్సిటీ ఏ-ప్లస్ గ్రేడ్ న్యాక్ గుర్తింపుతో పాటు ఎన్ఐఆర్ఎఫ్ 2024 ర్యాంకింగ్‌లో 88 వ ర్యాంకు సాధించిందన్నారు. యూనివర్సిటీ స్నాతకోత్సవ వేడుకలలో 92,118 విద్యార్థులకు డిగ్రీ పట్టాలను అందచేయడంతో పాటు ఉత్తమ ప్రతిభను కనబరిచిన 74 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ వేడుకలలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# JNTUH to award over 92K degrees, 74 gold medals

HYDERABAD: The Jawaharlal Nehru Technological University (JNTU) – Hyderabad will confer honorary doctorate to Professor TG Sitharam, Chairman All India Council for Technical Education, during its XIII convocation on Tuesday. During the cere-

ous students. A total of 92,118 degrees – 77,559 Undergraduate, 13,063 Postgraduate, 950 Doctor of Pharmacy, 305 Doctor of Philosophy and 241 other degrees will be presented to successful students during the event. Telangana Governor Jishnu Dev Varma,

the convocation and Professor Sitharam will deliver the convocation address.

"According to JNTUH officials, the University is in the process of revising the course curriculum and the syllabi of all UG and PG programmes in the form of R25 regula-

26," Professor Reddy said, adding that the main objective of the syllabus revision is to prepare industry need based curriculum that will enhance employability skills, "A total of 791 students of JNTU-Hyderabad University colleges/units have been placed during campus interviews for the

# సాంకేతిక వనం.. 13 ఏళ్ల సంబరం

- రేపు జేఎన్టీయూ స్నాతకోత్సవం
- ఏఐసీటీఈ ఛైర్మన్‌కు గౌరవ డాక్టరేట్

ఈనాడు, హైదరాబాద్- కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: అఖిల భారత సాంకేతిక విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ టి.జి.సీతారామ్‌కు జేఎన్టీయూ గౌరవ డాక్టరేట్ పురస్కారం లభించింది. సాంకేతిక విద్యారంగంలో పలు మార్పులకు శ్రీకారం చుట్టిన ఆయనకు 13వ స్నాతకోత్సవం సందర్భంగా డాక్టరేట్ అందించనున్నామని జేఎన్టీయూ హైదరాబాద్ ఉపకులపతి ప్రొ.టి.కిషన్‌కుమార్‌రెడ్డి ఆదివారం తెలిపారు. 3న నిర్వహించే స్నాతకోత్సవానికి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ హాజరవుతారన్నారు. 305 మందికి పీహెచ్‌డీ, 77,559 మంది విద్యార్థులకు ఇంజినీరింగ్ పట్టాలను ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు. వీరితోపాటు 13,063 మందికి ఎంటెక్, 950 మందికి డీ-ఫార్మా, 230 మందికి ఇతర డిగ్రీలు, 10 మందికి ఎంఎస్ డిగ్రీలు, అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించిన 74 మంది విద్యార్థులకు బంగారు పతకాలు బహూకరించనున్నామని వివరించారు.



టీజీ సీతారామ్‌కు పుస్తకం బహూకరిస్తున్న జేఎన్టీయూ వీసీ టీకేకే రెడ్డి

## అంతర్జాతీయ ప్రమాణాలు

- రాష్ట్రంలో తొలి సాంకేతిక విశ్వవిద్యాలయంగా పేరొందిన జేఎన్టీయూ నాణ్యమైన ఇంజినీరింగ్ విద్యను అందిస్తోందని ఉపకులపతి తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో పరిశోధనలు చేస్తున్నామని.. పరిశోధనలు, నాణ్యమైన విద్యకు గుర్తింపుగా గతేడాది న్యాక్ నుంచి 'ఏ ప్లస్' లభించిందన్నారు. ఇంజినీరింగ్ విభాగంలో జాతీయ స్థాయిలో ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో 88వస్థానం పొందినట్లు చెప్పారు.
- జేఎన్టీయూకు 215 అనుబంధ కళాశాలలుండగా.. 90 కళాశాలలకు న్యాక్ గ్రేడింగ్ ఉందని, మరో 90 కళాశాలల్లో వేర్వేరు కోర్సులకు ఎన్‌బీఏ గుర్తింపు ఉందన్నారు. పరిశ్రమలు, ఐటీ సంస్థలతో కలిసి పరిశోధనలు చేసేందుకు 29 సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని.. వీటితోపాటు ఐఐసీటీ, డీఎంఆర్ఎల్, డీఆర్‌డీవో, డీఆర్‌డీఎల్, సీఐటీడీ వంటి సంస్థలతో రూ.11.07 కోట్ల విలువైన ప్రాజెక్టులు చేస్తున్నామన్నారు.

## అంకుర సంస్థలు.. ఆకర్షణీయ ప్యాకేజీలు

క్యాంపస్‌తోపాటు అనుబంధ కళాశాలల విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఐటీసంస్థలు, పరిశ్రమల ప్రతినిధులతో ప్రాంగణ నియామకాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇటీవల ఓ విద్యార్థికి రూ.26 లక్షల వార్షిక వేతనం లభించిందన్నారు. విద్యార్థుల ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు వారితో అంకుర సంస్థలు ప్రారంభింపజేస్తున్నామని.. బహుళజాతి, కార్పొరేట్ సంస్థలతో పెట్టుబడులు పెట్టించేందుకు అనుసంధానకర్తగా వ్యవహరిస్తున్నామని చెప్పారు. ప్రేరణ కల్పించేందుకు వివిధ రంగాల్లో ఉన్నత స్థాయి విధులు నిర్వహిస్తున్న జేఎన్టీయూ పూర్వ విద్యార్థులతో 'మీట్ ద అచీవర్' కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. రిజిస్ట్రార్ కేవీ రావు, రెక్టార్ విజయకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.